Regd. Office: 1143 Samani Compound, C.T.S No. 1143, North Shivaji Nagar, Timber Area Sangli, Sangli, Sangli, Miraj, Maharashtra, India, 416416
Contact : +91 77199 13351 | **Email:** compliance@gttdata.ai | **Website:** www.gttdata.ai,

NOTICE OF 40TH ANNUAL GENERAL MEETING AND E-VOTING INFORMATION

NOTICE is hereby given that the Annual General Meeting (AGM) of the members of the Company will be held on Saturday, September 12, 2026 at 5.00 p.m. (IST) through Video Conferencing ("VC") / Other Audio Visual Means ("OAVM") to transact the businesses as set out in the notice of AGM in compliance with all the applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the rules made thereunder and the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations") read with all applicable circulars on the matter issued by the Ministry of Corporate Affairs ("MCA") and the Securities and Exchange Board of India ("SEBI"), to transact the business set out in the Notice calling the AGM.

The Annual Report for the financial year 2025-26 along with the Notice of AGM has been sent, electronically, on August 21, 2026, to all those shareholders holding shares as on August 14, 2026, and whose e-mail IDs are registered with the Company or the Registrar and Share Transfer Agent or their respective Depository Participant(s). The said Annual Report along with the Notice can be accessed / downloaded from the Company's website at www.gttdata.ai. It may also be accessed / downloaded from the website of BSE Limited at www.bseindia.com. The Notice of AGM is also available on website of Central Depository Services (India) Limited ("CDSL") at www.evotingindia.com being the agency appointed by the Company for providing VC and e-voting facility.

Manner of casting vote(s) through e-voting and to attend AGM through VC / OAVM:

Pursuant to provisions of the Act and Listing Regulations, the Company is providing to the shareholders the facility to exercise their right to vote by electronic means, i.e. remote e-voting and e-voting during the AGM (together referred to as "e-voting"). The facility of casting votes through e-voting is provided by CDSL. The Notice of the AGM inter alia contains the process and manner of e-voting, which includes the process and manner of e-voting by shareholders holding shares in physical form or by shareholders who have not registered their e-mail address. The process and manner to attend AGM through VC / OAVM is also given in the Notice of the AGM.

The remote e-voting period begins on Wednesday, September 09, 2026, at 9.00 a.m. (IST) and ends on Friday, September 11, 2026, at 5.00 p.m. (IST). The remote e-voting will not be allowed beyond the aforesaid date and time. A person, whose name is recorded in the Registrar of Members or in the Register of Beneficial Owners maintained by the Registrar and Transfer Agent / Depositories as on the Cut-off Date i.e. Saturday, September 05, 2026, only shall be entitled to avail the facility of e-voting and attend the AGM. The voting rights of shareholders shall be in proportion to their respective shareholding in the paid-up equity share capital of the Company as on the Cut-off Date. A person who is not a shareholder as on the Cut-off Date should treat this Notice solely for information purposes. A person who becomes shareholder of the Company after August 14, 2026 and holds shares on the Cut-off Date may exercise the voting rights through e-voting and attend the AGM, by following the instructions provided in the Notice of the AGM.

Shareholders attending the AGM who has not already cast their vote by remote e-voting shall be able to cast their vote during the AGM. The shareholders who have cast their vote by remote e-voting may also attend the AGM but shall not be entitled to cast their vote again. Only those shareholders, who are present in the AGM through VC / OAVM and have not cast their vote through remote e-voting, shall be eligible to vote through e-voting system available during the AGM. Once the vote on a resolution is cast by the shareholder, the shareholder shall not be allowed to change it subsequently.

All grievances connected with the facility for voting by electronic means may be addressed to Mr. Rakesh Dalvi, Sr. Manager, Central Depository Services (India) Limited, A wing, 25th floor, Marathon Futurex, Mafatlal Mill Compounds, N M Joshi Marg, Lower Parel (East), Mumbai – 400 013 or send an email to helpdesk.evoting@cdslindia.com or call toll free no. 1800 22 55 33.

Manner of registering / updating e-mail address, bank account details, etc.:

1. SEBI has mandated all the shareholders holding shares in physical more are requested too register / update KYC details such as PAN (Aadhar linked), Nomination details, Contact details (address with PIN, mobile number and e-mail address), Bank Account details (bank name, branch name, account number and IFS code) and specimen signature with the Company's Registrar and Transfer Agent ("RTA"), Niche Technologies Private Limited. The relevant forms prescribed by SEBI for furnishing the above details are available on the Company's website at https://www.cineradcommunications.com/ as well on RTA's website at https://nichetechpl.com/. For any clarifications / queries with respect to submission of above mentioned forms, shareholders may contact the RTA at +91 33 2280 6616 / 17 / 18 or by email on nichetechpl@nichetechpl.com.
2. Shareholders holding shares in dematerialized mode are requested to register / update KYC details such as PAN (Aadhar linked), Nomination details, Contact details (address with PIN, mobile number and e-mail address), Bank Account details (bank name, branch name, account number and IFS code) and specimen signature with the relevant Depository Participant.

By the order of the Board of Directors
For, GTT Data Solutions Limited
Sd/-
Ebrahim Nimuchwala
Company Secretary & Compliance Officer

Date: August 21, 2026
Place: Pune

AIA ENGINEERING LIMITED

(CIN : L29259GJ1991PLC015182)
Regd. Office : 115, GVMM Estate, Odhav Road, Odhav, Ahmedabad - 382415. Phone: 079-22901078, Fax: 079-22901077
Website: www.aiaengineering.com; E-mail: ric@aiaengineering.com

NOTICE OF 36TH ANNUAL GENERAL MEETING, E-VOTING INFORMATION AND RECORD DATE

Notice is hereby given that the 36th Annual General Meeting (AGM) of the Company is scheduled to be held on Tuesday, the 15th September, 2026 at 11.00 a.m. through Video Conference (VC)/ Other Audio Visual Means (OAVM), to transact the Ordinary and Special Businesses, as set out in the Notice of the 36th AGM. In accordance with the General Circulars of Ministry of Corporate Affairs No. 20/2020 dated May 5, 2020 read with Circulars No. 14/2020, 17/2020 and 03/2025 dated April 8, 2020, April 13, 2020, and September 22, 2025 respectively ("MCA Circulars for General Meetings") and The Securities and Exchange Board of India ("SEBI") circulars dated May 12, 2020, and October 3, 2024 ("SEBI Circulars for General Meetings"), the Notice of AGM along with the Annual Report inter alia, including the remote e-voting instructions has been sent in electronic mode to all the members whose e-mail IDs are registered with the Company or Depository Participant(s). For those shareholders whose e-mail IDs are not registered, a letter providing a weblink and QR Code for accessing the Notice of AGM and Annual Report for the Financial Year 2025-26 is being sent to them through Courier / Ordinary Post.

The Notice of AGM along with the Annual Report for Financial Year 2025-2026 can be downloaded from the website of the Company: www.aiaengineering.com and website of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com respectively and website of Central Depository Services (India) Limited (CDSL): www.evotingindia.com.

Remote E-Voting and E-Voting during AGM:

Pursuant to the provisions of Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 ("the Rules") as amended, and Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company is providing its members, the facility to exercise their right to vote by electronic means on all the business to be transacted as set forth in the Notice of AGM of the Company through the remote e-voting facility provided by CDSL. The detailed instructions for remote e-voting facility are contained in the Notice of the AGM which has been sent to the members.

The details pursuant to the provisions of the Companies Act, 2013 and the Rules are given hereunder:

1. Cut-off date for the purpose of remote e-voting : Tuesday, 8th September, 2026.
2. Date and time of Commencement of remote e-voting :
   From Friday, 11th September, 2026 at 09.00 a.m.
3. Date and time of end of remote e-voting : Upto Monday, 14th September, 2026 at 05.00 p.m. Those Members, who shall be present in the AGM through VC/OAVM facility and had not cast their votes on the resolutions through remote e-voting and are otherwise not barred from doing so, shall be eligible to vote through e-voting system during the AGM. The Members who have cast their votes by remote e-voting prior to the AGM can also attend/participate in the AGM through VC/OAVM but shall not be entitled to cast their votes again.
4. Persons who have acquired shares and become members of the Company after dispatch of the Notice of the AGM and holding shares as on the cut-off date i.e. 8th September, 2026 may cast their votes by following the instructions and process of remote e-voting as provided in the Notice of the AGM.
5. A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date only, shall be entitled to avail the facility of remote e-voting as well as e-voting in the AGM.
6. The manner of remote e-voting and e-voting during the AGM for shareholders holding shares in dematerialized mode, physical mode and for shareholders who have not registered their email addresses has been provided in the Notice sent to the members.
7. In case Member(s) have not registered their e-mail addresses with the Company/ Depository, please follow the below instructions to register e-mail address and mobile number for obtaining Annual Report and login details for e-voting:
   a. For Members holding shares in Physical mode are requested to update E-mail ID and Mobile Number by providing Form ISR -1 and ISR -2 available on the website of the Company at the link https://aiaengineering.com/investor-kyc/ as well as on the website of Registrar and Share Transfer Agent ("RTA") at the https://web.in.mpms.mufg.com/KYC-downloads.html.
   b. Members holding shares in Demat mode can get their E-mail ID & Mobile Number registered by contacting their respective Depository Participant.
8. In case you have any queries or issues regarding e-voting, you can refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at www.evotingindia.com under help section or write an e-mail to helpdesk.evoting@cdslindia.com or call at toll free no.: 1800 21 09911.
9. All grievances connected with the facility for voting by electronic means can be addressed to Mr. Rakesh Dalvi, AVP, Central Depository Services (India) Limited, A Wing, 25th Floor, Marathon Futurex, Mafatlal Mills Compound, N. M. Joshi Marg, Lower Parel (East), Mumbai - 400 013 or send an e-mail to helpdesk.evoting@cdslindia.com or call at toll free no.: 1800 21 09911.
10. In order to get the dividend amount credited directly in the bank account of the members, the members holding shares in physical mode can provide self-attested copies of PAN Card, Aadhar Card, Cancelled Cheque, Passbook, a request letter duly signed along with Form ISR - 1 by Registered Member to RTA. The members holding shares in demat mode, can approach their depository participant with whom they hold the demat account.
   The Record date for the purpose of AGM and to determine the list of members entitled to receive dividend for the Financial Year ended on March 31, 2026 is Saturday, 5th September, 2026.

For AIA Engineering Limited
Sd/-
S. N. Jetheliya
Company Secretary

Date : 21 August, 2026
Place: Ahmedabad

హెచ్‌జీసీఎల్ ఎండీగా ఉపేందర్ రెడ్డి బాధ్యతలు

- పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- బాధ్యతలు చేపట్టిన వెంటనే అధికారులతో కీలక సమీక్ష
- ప్రాజెక్టు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన..
- నాణ్యతతో గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా(ఎండీ) ఐఏఎస్ ఆర్. ఉపేందర్ రెడ్డి శుక్రవారం నానక్‌రాంగూడలోని హెచ్‌జీసీఎల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా సేవలందిస్తున్న ఆయనకు, హెచ్‌జీసీఎల్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ(ఎంఏయూడీ)పరిధిలోని ప్రణాళికా విభాగం తరఫున ప్రభుత్వం జీవో 808 ద్వారా ఈ నియామక ఉత్తర్వులను తక్షణమే అమల్లోకి వచ్చేలా జారీ చేసింది. ఉత్తర్వులు అందిన వెంటనే ఉపేందర్ రెడ్డి అధికారికంగా హెచ్‌జీసీఎల్ ఎండీ పగ్గాలు చేపట్టారు. అనంతరం హెచ్‌జీసీఎల్ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల పురోగతి, పలు కీలక అంశాలపై ఆయన సమగ్రంగా ఆరా తీశారు. హెచ్‌జీసీఎల్‌కు అప్పగించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో, అత్యంత సమర్థవంతంగా పూర్తి చేయడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్రస్థాయి పరిశీలన.. నాణ్యతే ముఖ్యం

సమీక్ష ముగిసిన వెంటనే ఆయన నగరంలోని వివిధ ప్రాజెక్ట్ ప్రాంతాలను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న ఇంజినీర్లు, అధికారులతో మాట్లాడి పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎక్కడా రాజీపడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. వివిధ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపం లేకుండా పనులు వేగవంతం చేయాలని సూచించారు. మౌలిక వసతుల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

ఆదాయం స్వల్పం...ఖర్చులు ఘనం

రాబడి రూ.59,642 కోట్లు, వ్యయం రూ.78,909 కోట్లు

- జులై నాటికే ద్రవ్యలోటు రూ.33,730 కోట్లు
- రెవెన్యూ లోటు రూ.19,267 కోట్లు
- పెన్షన్లకే రూ.10,492 కోట్ల వ్యయం
- అప్పులపైనే ఆధారపడుతున్న ప్రభుత్వం
- గ్రాంట్ల విడుదలలో కేంద్రం వివక్ష
- కాగ్ జులై నివేదికలో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం కన్నా ఖర్చులే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,41,263.59 కోట్లు ఆదాయం వస్తుందని, రూ.2,34,405.83 కోట్లు ఖర్చుపెడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.59,642.62 (24.72 శాతం) కోట్లు ఆదాయం మాత్రమే వచ్చింది. రూ.78,909.45 (33.66 శాతం) కోట్లు ఖర్చు చేసింది. అంటే ఆదాయం కన్నా రూ.19,266.83 కోట్ల ఖర్చు అదనం కావడం గమనార్హం. ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా ఖర్చులు అంతకంటే వేగంగా పెరుగుతున్నాయి. ఇంకోవైపు జులై నాటికి రూ.33,729.98 కోట్లు ద్రవ్యలోటు నమోదైంది. రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు ఉన్నది.

పన్నుల ద్వారా వచ్చే ఆదాయం బడ్జెట్ అంచనాల్లో 29.22 శాతం మేర ఉన్నప్పటికీ, వడ్డీలు, పెన్షన్లు, జీతాలు, సబ్సిడీలకు చెల్లించే వ్యయం గణనీయంగా పెరుగుతున్నది. మూలధన వ్యయానికి కేటాయించిన నిధుల వినియోగం మాత్రం 19.62 శాతానికే పరిమితమైంది. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆదాయం పెరుగుతున్నా ప్రభుత్వం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. జులై నాటికి సంబంధించిన ఆర్థిక గణాంకాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) విడుదల చేసింది.

పన్నుల ఆదాయం రూ.59,642 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.2,41,263.59 కోట్ల రెవెన్యూ రాబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.59,642.62 కోట్లు ఆదాయం వచ్చింది. అంటే బడ్జెట్ అంచనాలో 24.72 శాతం వచ్చింది. గతేడాది ఇదే కాలంలో నమోదైన 21.86 శాతం ఆదాయం రావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే రెవెన్యూ రాబడులు పెరిగాయి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం మెరుగుపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రూ.1,81,367.39 కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.53,004.40 కోట్లు వచ్చాయి. ఇది వార్షిక బడ్జెట్ అంచనాల్లో 29.22 శాతం. గతేడాది ఇదే కాలంలో 27.46 శాతం రావడం గమనార్హం.

పెరుగుతున్న పన్నుల ఆదాయం

రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం మెరుగుపడింది. జీఎస్టీ ద్వారా రూ.61,564.92 కోట్లు వస్తాయని అంచనా వేస్తే జులై నాటికి రూ.19,103.55 (31.03 శాతం) కోట్లు వచ్చాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.19,540.54 కోట్లు వస్తాయని అంచనా వేసింది. జులై నాటికి రూ.6,144.95 (31.45 శాతం) కోట్ల నిధులొచ్చాయి. అమ్మకపు పన్ను ద్వారా రూ.38,105.55 కోట్లు వస్తాయని అంచనా వేసింది. ప్రభుత్వానికి రూ.12,584.59 (33.03 శాతం) కోట్లు వచ్చాయి. ఎక్సైజ్ ద్వారా రూ.27,668.48 కోట్లు వస్తాయని అంచనా వేస్తే రూ.6,965.88 (25.18 శాతం) కోట్లు వచ్చాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.24,106.72 కోట్లు వస్తాయని అంచనా వేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5,502.15 (22.82 శాతం) కోట్ల ఆదాయం వచ్చింది. జీఎస్టీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, అమ్మకపు పన్ను వంటి రంగాల నుంచి వచ్చే ఆదాయం ఆశాజనకంగా కనిపిస్తున్నది.

పన్నేతర ఆదాయం పెరుగుతున్నా

పన్నేతర ఆదాయం కింద రూ.35,730.20 కోట్లు వస్తాయని అంచనా వేసింది. జులై నాటికి రూ.4,274.55 (11.96 శాతం) కోట్ల ఆదాయం వచ్చింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 4.22 శాతం మాత్రమే రావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పన్నేతర ఆదాయంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తున్నది.

కేంద్రం ఆర్థిక సహకారం అంతంతే...

కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.24,166 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.2,363.67 (9.78 శాతం) కోట్లు మాత్రమే వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అంతంత మాత్రంగానే ఉందని ఈ గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. తెలంగాణ పట్ల వివక్షను కనబరుస్తున్నదని తెలుస్తున్నది.

అప్పులపై ఆందోళన

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన రాబడులు రూ.59,945.53 కోట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.33,745.43 కోట్లు వచ్చాయి. ఇందులో అప్పుల ద్వారానే రూ.33,729.98 కోట్లు రావడం గమనార్హం. అడ్వాన్సులు, రికవరీల ద్వారా కేవలం రూ.15.45 ఓట్లు వచ్చాయి. అంటే రాష్ట్ర ఖజానాకు వచ్చిన మూలధన రాబడుల్లో దాదాపు మొత్తం అప్పుల ద్వారానే సమకూరిందని ఈ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. దీంతో అభివృద్ధి వ్యయానికి, ఇతర ఆర్థిక అవసరాలకు అప్పులపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడే పరిస్థితి కొనసాగుతున్నది.

జులై నాటికి రాష్ట్ర ద్రవ్యలోటు రూ.33,729.98 కోట్లుగా నమోదైంది. ఇది బడ్జెట్‌లో అంచనా వేసిన ద్రవ్యలోటులో 57.70 శాతం కావడం గమనార్హం. అదే సమయంలో ప్రాథమిక లోటు రూ.23,197.62 కోట్లుగా ఉన్నది. వడ్డీ చెల్లింపులను పక్కన పెట్టి చూసినా ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల్లో లోటు కొనసాగుతున్నది.

రాష్ట్ర అభివృద్ధికి నిధులేవి?

రాష్ట్ర అభివృద్ధి కీలకమైన మూలధన వ్యయానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.47,267.28 కోట్లు కేటాయించారు. జులై నాటికి రూ.9,272.65 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. అంటే 19.62 శాతం నిధులనే ప్రభుత్వం ఖర్చు చేసింది. రెవెన్యూ ఖర్చులు 33.66 శాతానికి చేరినా మూలధన వ్యయం మాత్రం 19.62 శాతానికే పరిమితం కావడం గమనార్హం. అంటే అభివృద్ధి పనులకు నిధులను ఖర్చు చేయడం లేదని తెలుస్తున్నది. అప్పులు, వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, సబ్సిడీల వంటి వాటికి తప్పనిసరిగా ఖర్చు చేయాలి. ఆ తర్వాత మిగిలితేనే అభివృద్ధి, మౌలిక వసతుల కోసం నిధులను ఖర్చు చేసే పరిస్థితి ఉన్నది. అందుకే అభివృద్ధి పనులకు నిధులు అంతంత మాత్రంగానే ఖర్చుపెడుతున్నారు.

పెరుగుతున్న రెవెన్యూ ఖర్చు

రెవెన్యూ ఖర్చు పెరుగుతున్నది. ఇందులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వడ్డీల చెల్లింపులకు రూ.21,304.39 కోట్లు ఉంటాయని ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.10,532.36 కోట్లు ఖర్చు చేసింది. అంటే నాలుగు నెలల్లోనే 49.44 శాతం ఖర్చు కావడం గమనార్హం. జీతాలు, వేతనాలకు సంబంధించి రూ.48,358.21 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసింది. జులై నాటికి రూ.17,874.35 (36.96 శాతం) కోట్లు ఖర్చయ్యాయి. పెన్షన్లకు సంబంధించి రూ.14,736.56 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం అంచనా వేసింది. జులై నాటికి రూ.10,492.35 కోట్లు ఖర్చు చేసింది. నాలుగు నెలల్లోనే 71.20 శాతం నిధులు ఖర్చు కావడం గమనార్హం. సబ్సిడీలకు రూ.18,105.16 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు రూ.7,870.31 (43.47 శాతం) కోట్లు ఖర్చయ్యాయి. పెన్షన్లకు సంబంధించిన వ్యయం బడ్జెట్ అంచనాలో 71 శాతానికిపైగా ఉండడం రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఒత్తిడిని సూచిస్తున్నది.

రెవెన్యూ లోటు పెద్ద సవాలు

రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ రాబడులు రూ.59,642.62 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లుగా ఉన్నది. దీంతో రూ.19,266.83 కోట్ల రెవెన్యూ లోటు నమోదు కావడం రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సవాలుగా ఉన్నది. రాష్ట్ర సొంత ఆదాయాన్ని మరింత పెంచి, రెవెన్యూ వ్యయం–రాబడుల మధ్య అంతరాన్ని తగ్గించాల్సి ఉంటుందని ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. అప్పులపై ఆధారపడటాన్ని నియంత్రించాలని కోరుతున్నారు. రెవెన్యూ వ్యయాలు పెరిగే కొద్దీ మూలధన ఖర్చుకు నిధులు కేటాయించి ఖర్చు చేయడం సవాలుగా మారుతుంది. మూలధన వ్యయాన్ని పెంచాల్సిన అవసరముందని ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు.

సెంట్రల్ బ్యాంక్ మెగా రిటైల్ అవుట్‌రీచ్

- రూ. 172 కోట్ల రుణాలు మంజూరు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రిటైల్ రుణ వ్యాపారాన్ని బలోపేతం చేయడం, ఖాతాదారులతో సంబంధాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మెగా రిటైల్ అవుట్‌రీచ్' కార్యక్రమం విజయవంతమైంది. కార్పొరేట్ ఆఫీస్ జనరల్ మేనేజర్ ఎ.డి. శ్రీనివాస్, రీజినల్ హెడ్ గజేంద్ర సింగ్ చౌహాన్ హాజరైన ఈ వేదికపై గృహలక్ష్మి, హోమ్, గోల్డ్, వెహికల్ లోన్లపై పరిశ్రమలో అత్యంత పోటీ వడ్డీ రేట్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. బలమైన సీఏఎస్ఏ బేస్ కలిగిన తమ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, ఈ ప్రచార కాలంలో ఇన్ ప్రిన్సిపల్ ఆమోదాలతో కలిపి మొత్తం రూ. 172 కోట్ల రుణాలు మంజూరు చేయగా.. రూ. 125 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదనంగా రూ. 24 కోట్ల లీడ్స్ సేకరించినట్లు బ్యాంకు అధికారులు వెల్లడించారు.

ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ అమలు చేయాలి : టీఎస్టీసీఈఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ అమలు చేయాలని టీఎస్టీసీఈఏ కోరింది. ఈ మేరకు టీఎస్టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కళాశాలల్లో బయోమెట్రిక్ స్థానంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ సిస్టం అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేసిందని గుర్తుచేశారు. అది అమలు కాకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ఫ్యాకల్టీ కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో మంది నిరుద్యోగులైన అధ్యాపకులకు ఉద్యోగ కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైనందించేందుకు ఫేసియల్ రికగ్నైజేషన్ సిస్టం ఉపయోగపడుతుందని తెలిపారు.

మంత్రి కొండా సురేఖపై అధిష్టానం చర్యలు తీసుకోవాలి



- తన కూతురు వ్యాఖ్యలపై స్పందించాలి
- పదవికి రాజీనామా చేసి పార్టీ నుంచి పోవాలి : కొండాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు ఇతరులపై బహిరంగ విమర్శలు చేసిన మంత్రి కొండా సురేఖ కూతరు సుష్మిత వ్యాఖ్యల నేపథ్యంలో సురేఖపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధిష్టానాన్ని కోరారు. కూతురు వ్యాఖ్యలపై మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. అందుకు కొండా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మంత్రి పదవికి రాజీనామా చేసి పార్టీ నుంచి వెళ్లిపోవాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్పులు బల్మూరు వెంకట్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, బాలు నాయక్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయ్‌వీర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు విలేకర్లతో మాట్లాడారు. గత పదేండ్లుగా తెలంగాణలో చేయని అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎత్తిన జెండాను దింపకుండా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు, గిట్టని వాళ్లు మాట్లాడితే సరే, కానీ ప్రభుత్వంలో ఉన్న వాళ్లు విమర్శలు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. కొండా సురేఖ కూతురు సుష్మిత సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడిన మాటలను ఖండించారు. కొండా సురేఖ తన కూతురు మాట్లాడిన అంశాలపై స్పందించాలని డిమాండ్ చేశారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు కష్టపడుతున్నారని తెలిపారు. నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని సూచించారు. అంతర్గత విషయాలను సీఎల్పీలోగానీ, ఇతర వేదికల్లో గానీ మాట్లాడాలే తప్ప బహిరంగ విమర్శలకు దిగడం సరైందికాదన్నారు. సుష్మిత మాటలు బాధ కలిగించాయన్నారు. ముగ్గురు, నలుగురు తమ పదవుల కోసం, స్వార్థం కోసం రోడ్లపై పడి ముఖ్యమంత్రి లక్ష్యంగా ప్రతిపక్షాలకు అస్త్రాలు అందిస్తున్నారని విమర్శించారు. కులాన్ని, మతాన్ని అడ్డం పెట్టుకుని పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తామంటే ఊరుకోబోమని వారు హెచ్చరించారు.